క్లుప్తంగా

28 నుంచి ప్రజాపాలన గ్రామసభలు

చింతకాని: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఈనెల 28 నుంచి జనవరి 5 వరకు మండలంలోని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. 28న తిరుమలాపురం, రాఘవాపురం, జగన్నాథపురం, రేపల్లెవాడ, 29న నాగులవంచ రైల్వేకాలనీ, నర్సింహాపురం, బొప్పారం, అనంతసాగర్, 30న చినమండవ, వందనం, సీతంపేట, కొదుమూరు, జనవరి 2న తిమ్మినేనిపాలెం, లచ్చగూడెం, మత్కేపల్లి, చింతకాని, 3న పందిళ్లపల్లి, నేరడ, బస్వాపురం, కోమట్లగూడెం, 4న గాంధీనగర్‌కాలనీ, నాగిలిగొండ, మధ్యాహ్నం పాతర్లపాడు, ప్రొద్దుటూరు, 5న నాగులవంచ, రామకృష్ణాపురం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మండల అధికారులు పాల్గొనే ఈ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ల్యాప్‌టాప్ వితరణ



ల్యాప్‌టాప్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: గ్రేటర్ విజన్ లయన్స్ క్లబ్ వైరా శాఖ ఆధ్వర్యంలో నిరుపేద బీటెక్ విద్యార్థినికి సోమవారం ల్యాప్‌టాప్ అందజేశారు. క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి, క్లబ్ బాధ్యులు కాపా మురళీకృష్ణ, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, డాక్టర్ రవిచంద్ర, ఉయ్యూరి రామకృష్ణ, కె.గోపి పాల్గొన్నారు.

చర్చికి విరాళం



చర్చిలో ట్రస్ట్ సభ్యులు

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఏ) ఆర్‌సీఎం చర్చికి ఎన్నారై భాగం ఫౌండేషన్ సభ్యులు రూ.15 వేలను వితరణగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా భాగం సేవాసమితి సభ్యులు భాగం బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆర్‌సీఎం చర్చిలో సౌండ్ సిస్టంకు విరాళం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాగం పాపారావు, కావూరి వెంకట్రావు, రంజాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న అప్పలరాజు

తల్లాడ: మండలకేంద్రంలో సోమవారం మట్టమ్మ హోటల్ అధినేత సరికొండ వీరంరాజు జ్ఞాపకార్థం వృద్ధులకు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తల్లాడ క్రీస్తు సంఘంలో సరికొండ అప్పల్‌రాజు 50 మందికి దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, సరికొండ రమణమ్మ, ఫాస్టర్ ఇశ్రాయేలు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతిని కొత్తపల్లి ఆకాష్ జట్టు, ద్వితీయ బహుమతిని సంతోష్ జట్టు, తృతీయ బహుమతి వికాస్ జట్టు గెలుపొందాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను క్రీడా దాతల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సత్యనారాయణరెడ్డి, కె.రాజశేఖర్, కొత్తపల్లి రాము, కృష్ణ ప్రసాద్, నంద్రు సుధాకర్, కోన సాయికార్తీక్, వేమిరెడ్డి శివ నాగిరెడ్డి, శీలం బాలకృష్ణారెడ్డి, సంతోష్, భరత్, శ్రీహరి, నరసింహారెడ్డి, సాయి, గణేష్, మణికంఠ, నారాయణరెడ్డి, అఖిల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

పరిశుద్ధ పండగ..

ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు
- చర్చిల్లో క్రైస్తవుల కోలాహలం

క్రైస్తవుల పరిశుద్ధ పండుగ అయిన క్రిస్మస్ వేడుకలను సత్తుపల్లి, వైరా, మధిర నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇళ్లను, చర్చిలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. స్టార్లు, క్రిస్మస్ ట్రీలు ఏర్పాటుచేశారు. పశువుల పాక ఏర్పాటుచేసి బాలయేసు జననం ఇతివృత్తాన్ని తెలియపరిచారు. ఈ మేరకు అర్ధరాత్రి చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభించారు. క్రీస్తు బోధనలు తెలుపుతూ పాటలు పాడారు, నృత్యం చేశారు. పాస్టర్లు బైబిల్ సూక్తులను వివరించారు. బలిపూజలు నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి పంచి పెడుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఏసు లోక రక్షకుడని తెలిపారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు గమనం నేటికీ అనుసరణీయమన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరాలో దివ్యబలి పూజ సమర్పిస్తున్న ఫాదర్లు



కల్లూరురూరల్: శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



పెనుబల్లి : కేకును కట్ చేస్తున్న పాస్టర్



బోనకల్: సీజీఎం చర్చిలో చిన్నారులు..



ఎర్రుపాలెం: అయ్యవారిగూడెం చర్చిలో..



వైరా: వైరాలోని ఆర్‌సీఎం చర్చిలో ప్రార్థన నిర్వహిస్తున్న క్రైస్తవులు



వైరా: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



సత్తుపల్లిటౌన్: ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



తల్లాడ: లూర్దుమాతా చర్చిలో ఏర్పాటుచేసిన పశువుల పాక



తల్లాడలో దివ్యబలిపూజ



మధిర : మాట్లాడుతున్న మల్లు నందిని



వైరారూరల్: బాలఏసు ప్రతిమను ఊరేగింపు..



సాంస్కృతిక కార్యక్రమం..



కొణిజర్ల: సీఎస్‌ఐ చర్చిలో..





చింతకాని: వాక్య ప్రసంగం చేస్తున్న ఫాస్టర్, ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



ముదిగొండ: అయ్యగారిపల్లిలో..



కారేపల్లి: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



వేంసూరులో..

దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు రూరల్: దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్‌లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సోమవారం పంపిణీ చేశారు. కల్లూరు మాజీ సర్పంచ్ పసుమర్తి పద్మావతి జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు చందర్‌రావు ఆర్థికసాయంతో 250మంది దివ్యాంగులకు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా మట్టా రాగమయి మాట్లాడుతూ... దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. దివ్యాంగులకు సదరం క్యాంపులు మండలస్థాయిలో ఏర్పాటు చేయాలని చందర్‌రావు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలోఆర్టీసీ టీఐ దామోదర్ రెడ్డి, రూట్ ఆఫీసర్ ఆనంద్, నాయకులు ఎస్‌కె.యాఖుబ్‌అలీ, సత్యంబాబు, తురాబ్ అలీ, బాజీబేగం, ప్రభాకర్ చౌదరి, లక్కినేని రమేష్ గోపాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి

సత్తుపల్లి: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా సోమవారం వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీను, నాగస్వామి, మధుసూదన్‌రావు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

కమ్మేసిన మంచు దుప్పటి



సత్తుపల్లి మంచుదుప్పటి కమ్మేసింది. సోమవారం తెల్లవారుజాము నుంచి ఉదయం 9 గంటల వరకు మంచు దుప్పటి సత్తుపల్లిని వీడలేదు. ఉదయం 9.30 గంటల సమయంలో మంచు తెరలను చీల్చుకుంటూ భానుడు ప్రకాశించాడు. అప్పటి వరకు వాహనదారులు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించాల్సి వచ్చింది. మున్సిపల్ సిబ్బంది మంచులోనే విధుల్లో నిమగ్నమయ్యారు.

– సత్తుపల్లిటౌన్

భగవద్గీత పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చాటిన విద్యార్థులు

మధిర: మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో సోమవారం నిర్వహించిన భగవద్గీత శ్లోక, క్విజ్ పోటీల్లో పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ప్రథమ, తృతీయ ప్రోత్సాహక బహుమతులను సాధించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు, పద్మ, జ్యోతి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీని గెలిపించండి



మాట్లాడుతున్న దయానంద్

సత్తుపల్లిరూరల్: సింగరేణి ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి మండలం కిష్టారం ఓసీలో ఎన్నికల ప్రచారంలో సింగరేణి కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు దయానంద్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. వీరికి సంఘం కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని అప్పారావు, చెన్నకేశవరావు, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

సత్తుపల్లిరూరల్: 67వ జాతీయ స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు జిల్లా నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి వి.పిచ్చయ్య సోమవారం తెలిపారు. ఆదివారం సంగారెడ్డిజిల్లా సదాశివపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపికల్లో జిల్లా నుంచి బి.నితిన్, ఎం.సుదర్శన్, జి.గణేష్, ఎస్‌కె ఖాదీర్‌పాషా, జి.విగ్నేష్, కె.సాయి చరణ్ ఎంపికయ్యారన్నారు. వచ్చే నెల 5 నుంచి 8 వరకు పంజాబ్‌లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వీరిని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి మూర్తి, మూసా, సైదేశ్వరరావులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులు

కేసు నమోదు

చింతకాని: వాహనాలను అతివేగం, అజాగ్రత్తగా నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతకాని బస్టాండ్ సెంటర్‌లో వాహనాల తనిఖీ చేపట్టగా ఇద్దరు వ్యక్తులు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడపటంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

'భగీరథ' పైప్‌లైన్ లీకేజీ..



రోడ్డు పైన భారీగా చేరిన నీరు

వైరా: వైరాలోని బస్టాండ్ వెనక రోడ్డులో జాతీయ రహదారి పక్కనే మిషన్ భగీరథ పైప్‌లైన్ గేట్ వాల్వ్ సోమవారం లీకవ్వడంతోనీరు భారీగా ఎగిసి పడింది. సుమారు ఆరు అడుగులు మేరా నీరు ఎగిసి పడి రోడ్డు మీదకు చేరడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. నీరంతా వృథాగా పోతున్న విషయాన్ని స్థానికులు అధికారులకు తెలపడంతో నీటి సరఫరా నిలిపి వేశారు. త్వరితగతిన మరమ్మతులు చేసి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.



లీకవుతున్న పైప్‌లైన్